

# దుమ్ములేపారు..





- విద్యార్థుల్లో జోష్ నింపిన 'రంగమ్మ..మంగమ్మ'
- అదిరిన...ర్యాంప్ షో
- ఉర్రూతలూగించిన ప్రముఖ సినీ గాయకులు రాహుల్ సిప్లిగంజే, మాళ విక

భీమారం, ఏప్రిల్ 12 : కిట్స్ కాలేజీలో గురువారం రాత్రి ర్యాంప్.. ఫ్యాషన్‌షోలు దుమ్మురేపాయి. ప్రముఖ సినీ గాయనీ మాళవిక ఆలపించిన 'రంగమ్మ.. మంగమ్మ'.. 'చూశా.. చూశా.. ఒక హృదయాన్నే.. పిల్ల మెల్లగా వచ్చిందే'.. పాటలు విద్యార్థులను ఉర్రూతలూగించాయి. గాయకుడు రాహుల్ సిప్లిగంజే తెలంగాణ ఫోక్‌లో శంకర్‌జీ భేటా.. బొమ్మోల ఉందిరా పోరి.. అంటూ ఆలపించిన గీతాలు జోష్ నింపాయి. విద్యార్థులు అదిరేటి డ్రెస్‌లతో ర్యాంప్ షోలు ఆకట్టుకున్నాయి. ఫ్యాషన్ షోలు, ఉత్సాహంగా చేసిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులు కేరింతల మధ్య డీజే జోష్‌గా జరిగింది.







# మన సంస్కృతి గొప్పది..

- భారతీయ సంస్కృతి, సంప్రదాయలను పరిరక్షించాలి..
- ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ

భీమారం, ఏప్రిల్ 12 : సాంకేతిక విద్యతోపాటు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో గురువారం జాతీయ సంస్కృతి సంబరాల 'సంస్కృతి-18' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా భరద్వాజ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతిని ప్రపంచదేశాలు అలవర్చుకుంటున్నారని తెలిపారు. భారతీయ సంస్కృతి ప్రపంచంలోనే గొప్పదన్నారు. సెల్‌ఫోన్స్, ఇంటర్‌నెట్, వాట్సప్ లాంటి సమాజిక మద్యమాలకు బానిస కాకుండా మానవీయ విలువలను కాపాడాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. తాను ఉస్మానియా యూనివర్సిటీలో సివిల్ ఇంజినీరింగ్ చేశానని, సినిమాపై మక్కువతో చిత్ర రంగంలోకి వెళ్లాన్నారు. ఐదు సంవత్సరాల ఇంజినీరింగ్ విద్యను నాలుగేళ్ల కోర్సుగా మార్చేందుకు విద్యార్థి దశలో పోరాటం చేసి సాధించామన్నారు. కిట్స్ డైరెక్టర్ డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ సంగీతం, సాహిత్యం, నృత్యాలు, నాటకాలు, ఫొటోగ్రఫీ క్లబ్‌లను ఏర్పాటు చేసి విద్యార్థులను గ్లోబల్ సిటిజన్ ఇంజినీర్లు ఎదిగేలా విద్య, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏకశిల ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు ఇరసాని రాంరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్‌రావు, సంస్కృతి-18 చైర్మన్ ప్రొఫెసర్ శ్రీధర్, ప్రోగ్రాం కన్వీనర్ నర్సిహ్మారావు, ప్రభాకరాచారి, విద్యార్థి ప్రెసిడెంట్ అబ్దుల్ వహీద్, కో-ఆర్డినేటర్లు విశ్వేశ్వర్ధన్, పూజిత, మహేశ్, సుష్మితాసేన్, సూరజ్ పవార్, బార్గవ్ పటేల్ పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ

**ఉట్టిపడిన సంస్కృతి..**

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థుల వేషధారణ కాలేజీ క్యాంపస్‌కు కొత్త శోభను తెచ్చింది. విద్యార్థులు పంచకట్టు, దోవతి, లుంగీలు, శార్వానీలతో ప్రదర్శనలు చేశారు. విద్యార్థినులు పట్టు పరికిణిలు, ఫ్యాన్సీ చీరలు, లంగా వోణిలతో నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు.

**కళాశాలలో నేటి కార్యక్రమాలు..**

కిట్స్ కాలేజీలో శుక్రవారం డీజే సన్‌బర్న్ కార్యక్రమంలో ప్రముఖ డీజే అంతర్జాతీయ గాయకురాలు జులియా బ్లిస్‌తో విద్యార్థులను ఉరుతూలుగించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 'ఎలిగంటికా' ప్యాషన్ షో, డిజే, డిస్కో, దాండియా నిర్వహించన్నట్లు తెలిపారు.





ట్రెడిషన్ డ్రెస్‌లో విద్యార్థినీ విద్యార్థులు